# కేసీఆర్‌ను కలిసేందుకు వెళ్తే అడ్డుకుంటారా?

- **ఇదేం ప్రజాస్వామ్యం అంటూ మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి ఆగ్రహం**

**మెదక్ సెప్టెంబర్ 08 (ప్రజా స్వరం)**

మాజీ సీఎం కేసీఆర్ ను కలిసేందుకు ఎర్రవెల్లి వెళ్తున్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి కారు ను గౌరారం పోలీస్ స్టేషన్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆమె పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను కలిసేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను ఎక్కడికక్కడ అడ్డుకుని అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు ఫామ్‌హౌస్ ముట్టడికి వెళ్తే ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. అధికార పార్టీకి ఒక న్యాయం, ప్రతిపక్షానికి మరో న్యాయమా అని నిలదీశారు. ఇదేనా ప్రజా పాలన, ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ప్రతిపక్ష నాయకుల ప్రజాస్వామ్య హక్కులను కాలరాయకుండా ప్రభుత్వం అణచివేత ధోరణిని విడనాడాలని పద్మా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు.




# అక్రమ అరెస్టుతో ప్రజా ఉద్యమాలు ఆపలేరు: బీఆర్ఎస్ నేత హరీష్ రావు

**జవహర్ నగర్, సెప్టెంబర్ 8,(ప్రజాస్వరం):**

అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి. ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలపై దాడులు చేయడం సిగ్గుచేటని సిద్దిపేట ఎమ్మెల్యే బీఆర్ఎస్ నేత హరీష్ రావు అన్నారు. మంగళవారం కేసిఆర్ ను కలిసేందుకు ఎర్రబెల్లి బయలుదేరిన హరీష్ రావును బొల్లారంలో అరెస్ట్ చేసిన పోలీసులు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ తరలించారు. సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. సమస్యలను పక్కదారి పట్టించేందుకు ప్రభుత్వం ఇలాంటి రాజకీయాలు చేస్తుందని తెలంగాణ మహిళా ఎమ్మెల్యేలు సబిత ఇంద్రారెడ్డి. సునీత లక్ష్మారెడ్డి లపై దాడి తెలంగాణ ఆడపడుచులపై జరిగినట్టే అన్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి. జనగామ ఎమ్మెల్యే. పల్ల రాజేశ్వర్ రెడ్డి. హరీష్‌రావుకు మద్దతుగా భారీగా బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు . జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ ధర్నాలతో నిర్వహించారు.



# బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్ట్

**జవహర్ నగర్, సెప్టెంబర్ 8 (ప్రజాస్వరం):**

జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం నుంచి పోలీసులు బీఆర్ఎస్ నేతలను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.మాజీ మేయర్ మేకల కావ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కావాలనే తమను అక్రమంగా అరెస్టు చేస్తుందని ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఈ విధంగా రాజకీయాలను చేస్తూ కాలం వెల్లదీస్తుందని ఆమె ఆరోపించారు. బిఆర్ఎస్ అధ్యక్షుడు కొండల ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు జిట్టా శ్రీవాణి శ్రీనివాస్ రెడ్డి ,సంగీతరాజశేఖర్, పల్లపు రవి, నాయకులు బండ కింది ప్రసాద్ గౌడ్, రెడ్డిశెట్టి మహేష్ జలంధర్, సాదిక్, శోభ రెడ్డి పలువురు నాయకులను పోలీస్ స్టేషన్కు తరలించారు.







# తూప్రాన్ పోలీస్ స్టేషన్ లోనే బీఆర్ ఎస్ నాయకులు

**ప్రజాస్వరం, మెదక్ / తూప్రాన్ :**

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల బీ ఆర్ ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జరుగుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మనోహరాబాద్ పోలీసులు మండలంలో ఉన్న బి.ఆర్.ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. అనంతరం మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ నుంచి తూప్రాన్ డిఎస్పి కార్యాలయానికి తరలించారు. ఉదయం నుంచి వారిని పోలీసుల అదుపులోనే ఉంచారు. ఎర్రవల్లి లో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తుంది. రాష్ట్ర నాయకులు శేఖర్ గౌడ్, మండల బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్, నాయకులు లక్ష్మణ్ సింగ్ , రేణు కుమార్ నరేందర్ గౌడ్, కాయితయ్య, సాయి, మహేష్, బిక్షపతి తదితరులు పోలీస్ స్టేషన్ లో ఉన్నారు.







# కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన

- **అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు**

**ప్రజాస్వరం,మేడ్చల్**

మేడ్చల్: కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మేడ్చల్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి, ప్రభుత్వం ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ గ్రంధాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్,ఎల్లంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ శ్రీదేవి,కౌన్సిలర్ నిశిత రెడ్డి మహిళా నాయకురాళ్లు నీలిమ,ఉమా లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని, ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని నాయకులు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. రైతులు, మహిళలు, యువత, కార్మికులు, ఉద్యోగులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు.



అలాగే నిన్న అసెంబ్లీ గేట్ వద్ద బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు దాడి చేయడాన్ని నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు వచ్చిన మహిళా ప్రజాప్రతినిధులపై పోలీసులు దాడి చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసుల వ్యవహరించిన తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రతిపక్ష నాయకులపై అణచివేత ధోరణి సరికాదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. మహిళా ప్రజాప్రతినిధులపై జరిగిన ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో నెలకొన్న అసంతృప్తిని ప్రభుత్వం గుర్తించి, ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. లేనిపక్షంలో ప్రజల తరఫున మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్య కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ నవీన్ రెడ్డి,మండల ఈశ్వరయ్య,హారత్ రెడ్డి,మహేందర్,శైలేందర్,న్యాయవాది చంద్రశేఖర్,వెంకట్,పద్మ,వరలక్ష్మి,వసంత,శారద లతో పాటు తదితరులు పాల్గొన్నారు.




